




GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 153 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 31 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్









## తెలంగాణ కేబినెట్ సంచలన

# నిర్ణయం

**రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం**

### ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

### సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

**హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినెట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది.

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

### ఎరవుఉల కొరతపై విమర్శలు

### పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా

### కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.






## ట్రంప్ సుంకాలు

# చట్టవిరుద్ధం

### అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

**వాషింగ్టన్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది.

## మరోమారు కాళేశ్వరంపై

# హరీష్ పిటిషన్

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న

**హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు.

# ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

### నిత్యం ముళ్ల ప్రయాణం నాది ఎన్నో సమ్మెట దెబ్బలు తిన్న

### రాజకీయం హత్య బెదరింపు వ్యవహారంపై శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు



**నెల్లూరు,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ల మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు బెదరదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు..

## ప్రారభమయిన తెలంగాణ అసెంబ్లీ

### దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం

### మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్

### నివాళి మండలిలో దివంతగత సభ్యులకు సంతాప

### తీర్మానం ఉభయ సభలు సోమవారానికి వాయిదా

**హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు.



# కల్కాజీ ఆలయ సేవకుడు దారుణ హత్య

### ఢిల్లీలో ప్రజలు క్షేమంగా లేరని కేజ్రీవాల్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,ఆగస్ట్30(సమయజ్యోతి :**

ఢిల్లీలోని కల్కాజీ ఆలయంలోని సేవకుడు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. అసలు ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆలయంలో సేవకుడిని హత్య చేసేముందు ఆ దుర్మార్గుల చేతుల వణకలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాకపోతే మరేమటి అని ఆయన ఎక్స్ లో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి నాలుగు ఇంజన్లు ఢిల్లీని ఇంతటి స్థితికి తీసుకువచ్చాయి.

## పవర్ పాయింట్ సంప్రదాయం

# ఎక్కడుంది?

### గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి

### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్దమన్న శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఆగస్ట్30 (సమయజ్యోతి ):**

ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.



# సిఎం రేవంత్‌తో సిఎస్ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

## విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత

**చెన్నై,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా.గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటు–తో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు– ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్‌లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి.. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవన్నారు. యువతలో హఠాత్తుగా సంభవిస్తున్న గుండెపోటు– మరణాలకు ఒత్తిడి, దీర్ఘకాలిక పని గంటలే కారణమని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. వైద్యులు రోజుకు 12–18 గంటలు పనిచేయాల్సి వస్తుందని.. కొన్నిసార్లు ఒకే షిఫ్ట్‌లో 24 గంటలు కూడా విధుల్లో ఉండాల్సి వస్తుందన్నారు. అందువల్ల వారిపై ఒత్తిడి అధికంగా ఉంటు–ందన్నారు. మరికొందరిలో అనారోగ్యకరమైన జీవనశైలి, శారీరక వ్యాయామం లేకపోవడం వంటి అనేక కారణాలు కూడా ఉండొచ్చని తెలిపారు.

# మరో ఏడుగురు మావోల లొంగుబాటు

**ములుగు,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ– సభ్యుడు(ఆఈః) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు– పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు– వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన పక్రియ కొనసాగుతోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసనసభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బందుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ–ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు– అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు– అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు

# ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

మొదటి పేజీ తరువాయి

విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987–88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ– డైరెక్టర్‌గా 1988–93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని–కై– ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు– పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

# రెండు రోజులంటే ఎలా

**కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం**

**వరదలపై చర్చిద్దామంటే**

**బురదరాజకీయం**

**అందుకే బిఎసి నుంచి**

**వాకౌట్ చేశాం**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్,ఆగస్ట్30 (సమయజ్యోతి ):**

రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు– నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు– గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు– రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సిటీ పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు–ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ–ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు– కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

## రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

**-సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం**

**-ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు**

**హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ– అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ– హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు–, ఇటీ–వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు– ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 – 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టదాని–కై–నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ

## మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):**



అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ– (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్

## వరద ఉద్ధృతిపై ప్రాజెక్టు అధికారులతో సమీక్ష

## దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 30 :**

నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను శనివారం జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు నిజాంసాగర్, గడ్డెన్నవాగు, కౌలాస్ నాల, లెండి ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి, మంజీర ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పోటెత్తుతోందని అన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.5 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1084.5 అడుగులు, 58.357 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి 4.90 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 39 ఫ్లడ్ గేట్లతో పాటు వరద కాలువ, కాకతీయ, సరస్వతీ, లక్ష్మి మెయిన్ కెనాల్స్ ద్వారా దిగువకు 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ వివరించారు. వరద ఉద్ధృతి వల్ల రిజర్వాయర్ ఎగువ భాగంలోని కందకుర్తి, హున్సా, కొప్పర్గా, హంగర్గా తదితర గ్రామాలను వరద నీరు చుట్టుముట్టిన నేపథ్యంలో బ్యాక్ వాటర్ ను తగ్గించేందుకు ఎస్సారెస్పీ ద్వారా పెద్ద ఎత్తున 6 లక్షల క్యూసెక్కుల పైచిలుకు నీటిని దిగువ గోదావరి లోకి విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు వరద తీవ్రతను సమీక్షిస్తున్నామని అన్నారు. ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ, ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లోకు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు





తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతోందని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ ప్రజ్ఞాన్ మాల్వియా, ఎస్సారెస్పీ, ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, రామారావు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 30 :**

ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆనుకుని దిగువన గల పోచంపాడ్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తి కోసం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంబూషియా చేప పిల్లలను పెంచుతున్న ఫిష్ పాండ్స్ ను సందర్శించారు. గంబూషియా చేప పిల్లలను పెద్ద సంఖ్యలో పెంచాలని, దోమలు వృద్ధి చెందకుండా మురుగు నీటి కాల్వలు, నిలువ నీటి గుంతలలో ఈ చేప పిల్లలను వదలాలని కలెక్టర్ సూచించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలలో గంబూషియా చేప పిల్లలను వదలాలని, అనంతరం బోధన్ భీమ్గల్ మున్సిపాలిటీలలో కూడా వదిలేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, పూర్తి లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి జరిగేలా చూడాలని, ఉత్పత్తి కేంద్రంలో పైప్ లైన్ లు, ఇతర మరమ్మత్తు పనులు వెంటనే చేయించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ ప్రసాద్ కు కలెక్టర్ సూచించారు.



# వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్, శనివారం ఏర్గట్ల మండలం తడపాకల్, గుమ్మిర్యాల్, దొంచంద గ్రామాలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. గోదావరి నది వరద ఉధృతికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి, రైతులకు ధైర్యం కల్పించారు. త్వరితగతిన పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని, వ్యవసాయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన శోభాయాత్రకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి: ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 30.**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగాలని, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయం అయిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, శనివారం సెట్ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని స్థాయి పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. శోభాయాత్రల మార్గాల్లో ముందుగానే తనిఖీలు చేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎస్పీ అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, నిమజ్జన ఘాట్ల వద్ద ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. శాంతిభద్రతల కోసం ప్రతి చోట పికెటింగ్, పెట్రోలింగ్ బృందాలు 24 గంటలు విధుల్లో ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలని, అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక మార్గాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా, వాహనాలు ఎక్కడికక్కడ ఇరుక్కుపోకుండా చూసుకోవాలి" అని సూచించారు. గణేష్ శోభాయాత్ర రూట్లలో డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన శోభా యాత్రలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు, జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలు, పట్టణాలు జలమయం అయి లోతట్టు ప్రాంతాలు, ఇళ్లు నీటమునిగిపోగా, వాగులు–వంకలు పొంగిపొర్లి రహదారులు దెబ్బతిన్నాయి. ఇంకో రెండు రోజులు కూడా వర్షాల సూచనలు ఉన్న కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా వరదలో



చిక్కుకుపోయిన వారికి తక్షణ సహాయం అందించేందుకు, రెస్క్యూ బృందాలను, బృందాలను, లైవ్ జాకెట్లు, రబ్బరు బోట్లు, అందుబాటులో ఉంచి తక్షణ సహాయానికి సన్నద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు అలర్ట్ గా ఉండాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ప్రమాదంలో పడకుండా వరద ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, చెరువులు, వాగులు, రోడ్లు దెబ్బతిన్న చోట్ల "రెడ్ ఫ్లాగ్స్" ఏర్పాటు చేసి వాటిని స్పష్టంగా "గా ప్రజలకు తెలియ జేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు, అన్ని స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి, క్యాన్సర్ రోగికి కలెక్టర్ ఆర్థిక చేయూత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్ లోని దవాఖాన లో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు, కలెక్టర్ కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.

**క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం**

సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ...బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు చిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.





# సెప్టెంబర్ 2 వ తేదీన జరిగే మద్దులేశ్వరి మాత ఉత్సవాలను జయప్రదం చేయండి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మున్సిపాలిటీ లోనీ 8వ వార్డు జగన్ వాడ లో వెలసిన పద్మశాలి కులదైవమైన మాత మద్దులేశ్వరి ఉత్సవాలు సెప్టెంబర్ 2 న జయప్రదం చేయాలని కోరుతూ పద్మశాలి సంఘం కమిటి పద్మశాలి యువజన సేవా సమితి సభ్యులు పద్మశాలి కుటుంబీకుల గడప గడప కి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. సోమవారం సెప్టెంబర్ 1 సోమవారం రోజు మద్దులేశ్వరి మాత గుడిలో అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు,సెప్టెంబర్ 2 మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుండి అమ్మవారి దేవాలయం వరకు బోనం కుండ బయలేదేరుతుందని,సెప్టెంబర్ 3 బుదవారం రోజు ఉదయం 11 గంటలకు బోనం సద్దికుండా సమర్పించడంతో మద్దులేశ్వరి ఉత్సవాలు ముగుస్తాయిని సంఘం అధ్యక్షులు పారుపల్లి సత్యన్న తెలిపారు.పద్మశాలి కుటుంబీకులు ఈ 3 రోజుల ఉత్సవాలలో అందరూ పాల్గొని ఘనంగా జరుపుకుందామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొంగరి భాస్కర్,ప్రధాన కార్యదర్శి జన్ను నాగరాజు,కోశాధికారి గోపి,సిద్ధి రాములు,యువజన సేవా సమితి ప్రధాన కార్యదర్శి కొంగరి కృష్ణమూర్తి, సభ్యులు వెంకటేష్, భాగ్య రాజ్,రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది. ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురు చూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువు లును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామా బాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరద లకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్లో తాజాగా మరోసారి క్లౌడ్బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లు కూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూ కశ్మీర్లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్నాగ్ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగ డంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్ లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్ష పాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవ నాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బ తిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణ మైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండ చరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చి వేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకు పోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు– పంట పొలా ల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభ వాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచిం చడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణ మైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేస యడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్ధరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది.

# తెలంగాణ సాయుధపోరాట యోధుడు చెన్నమనేని రాజేశ్వరరావు జయంతి (ఆగస్ట్ 31)



కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులలో ఒకరైన చెన్నమనేని రాజేశ్వరరావు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సీనియర్ రాజకీయ నాయకుడు, సిరిసిల్ల మాజీ శాసనసభ్యుడు. రాజేశ్వరరావు ఆరు సార్లు శాసనసభ్యులుగా గెలిశారు. 1957లో మొదటిసారి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు . సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఐదు సార్లు, మెట్పల్లి నుంచి ఓ సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇతని స్వస్థలం కరీంనగర్ జిల్లా వేములవాడ మండలం మారుపాక గ్రామం. రాజేశ్వర రావు రాజకీయ జీవితం సీపీఐ పార్టీతో ప్రారంభమైంది.రాజేశ్వరరావు ఆగస్టు 31, 1923న జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ, ఎల్.ఎల్.బి.పట్టా పొందారు. విద్యార్థి దశలోనే జాతీయోద్యమం లోనూ, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ పాల్గొన్నారు. వీరి సతీమణి లలితాదేవి. ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు. రాజేశ్వరరావు 1947 ఆగస్టు 15, న హైదరాబాదులో జాతీయ జెండాను ఎగురవేశారు. హైదరాబాదు రాజ్య విమోచన అనంతరం కమ్యూనిస్టు పార్టిలో చేరి కమ్యూనిస్టు, పీడీఎఫ్ తరపున 5 సార్లు శాసనసభకు ఎన్నికైనారు . సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా సేవలందించారు . వీరు 1999లో కమ్యూనిస్ట్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ పార్టీ నుండి 2004లో శాసనసభ్యులుగా గెలుపొందాడు. 2009లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి వైదొలగి, అతని కుమారుడు చెన్నమనేని రమేష్ బాబుకు టికెట్ ఇప్పించి గెలిపించారు .ఇతని సోదరుడు చెన్నమనేని విద్యాసాగర్ రావు భారతీయ జనతా పార్టికి చెందిన ప్రముఖుడు, కేంద్ర మంత్రిగా పనిచేశారు, ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నరుగా యున్నారు. మరో సోదరుడు చెన్నమనేని హన్మంతరావు జాతీయ స్థాయిలో పేరుపొందిన ఆర్థికవేత్త. రాజేశ్వరరావు కుమారుడు చెన్నమెనేని రమేష్ బాబు వేములవాడ నియోజకవర్గం శాసనభ్యులుగా పనిచేసారు . రాజేశ్వరరావు చిన్న కుమారుడు చెన్నమనేని వికాస్ వైద్యరంగంలో రేడియాలజిస్ట్గా పేరుపొందారు .అనారోగ్యంతో 2016 మే 9 వీరు తుదిశ్వాస విడిచారు.

సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్ 9490833108.

# జస్టిస్ సుదర్శన్రెడ్డికి లెఫ్ట్ మద్దతు

## -ఆయన గెలుపు అవసరముందని వెల్లడి-ఐదు వామపక్షాల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్రెడ్డికి ఓటు– వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాం గం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకు గానూ ప్రజల్లో గౌరవాభి మానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథ మికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలు చేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బ తీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయ త్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజ నాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీ లించాల్సిం దిగా కోరుతూ లోక్సభ, రాజ్య సభ ఎంపీలందరికీ లేఖలు రాయ నున్నట్లు– జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు– తెలిపారు. అంతకు ముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్సిపి (ఎస్పి) అధ్యక్షుడు శరద్ పవార్లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ–లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్సిపి ఎంపిలు ఓటు– వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

## ప్రసాదం కోసం సేవకుడిపై దాడి

## దుండగుల కర్రల దాడిలో మృతి

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్గా మారాయి.ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. ఒక్కడిని చేసి మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడు ఉత్తరప్రదేశ్లోని హర్దోయ్ జిల్లాలోని ఫట్టేపూర్ ప్రాంతానికి చెందిన యోగేంద్ర సింగ్ (35)గా పోలీసులు గుర్తించారు. గత 14 నుంచి 15 సంవత్సరాలుగా కల్కాజీ ఆలయంలో సేవాదార్గా పనిచేస్తున్నాడు. భక్తులకు ఆచారాలు, నైవేద్యాల విషయంలో సహాయం చేస్తుంటాడు. కానీ కొందరు దుండగులు అకారణంగా కొట్టి చంపేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. స్థానికులు బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.. అప్పటికే మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. దక్షిణపురి నివాసి అయిన 30 ఏళ్ల అతుల్ పాండే అనే నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు– పోలీసులు పేర్కొన్నారు.

# మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు– ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు– రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు– ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు– మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు– కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు– రూ.131 వద్ద విక్రయాలు జరగుతున్నాయి.

# కల్కాజీ ఆలయ సేవకుడు దారుణ హత్య

## ఢిల్లీలో ప్రజలు క్షేమంగా లేరని కేజ్రీవాల్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ఢిల్లీలోని కల్కాజీ ఆలయంలోని సేవకుడు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. అసలు ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆలయంలో సేవకుడిని హత్య చేసేముందు ఆ దుర్మార్గుల చేతుల వణకలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాకపోతే మరేమటి అని ఆయన ఎక్స్ లో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

గత శుక్రవారం బిహర్ ఓటర్ యాత్ర సభలో రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ తల్లిని దూషించడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, కరెడ్ల మల్లారెడ్డి, రాయం రాజు, కోల కృష్ణ, కస్తూరి కార్తీక్ రెడ్డి, బాధ నరేష్, చికోటి మహేష్, చిట్నేని శ్రీనివాస్ రావు, మీస శంకర్, మీస శంకర్, నర్ర ప్రశాంత్ రెడ్డి, పెంజర్ల కళ్యాణ్, రాయం రాజు బిజెపి పాల్గొన్నారు.



# హెచ్ఎం రాజారామ్ కు ఉద్యోగ విరమణ సన్మానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

శనివారంతో పదవి విరమణ పొందిన బాల్కొండ మండలం బస్సాపూర్ హెచ్ఎం ద్యావతి రాజారాం సేవలు ఆదర్శమని, ప్రశంసనీయమని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజారామ్ కు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, ఆయన విద్యా సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ఓ.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఈవిఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 30.

కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. గోదాములో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలను పరిశీలించారు. ఈవిఎం భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని, గోదాములో 24 గంటల పహారా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏవో సూర్యారావు, అధికారులు పాల్గొన్నారు.



# నేడు అమరచింతకు సినీ నిర్మాత మహంకాళి శ్రీనివాసులు రాక



సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

సిని నిర్మాత అమరచింత గద్వాల పట్టుచీరల వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులు ఆదివారం అమరచింత కు మధ్యాహ్నం 2 గంటలకు విచ్చేస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని బీసీ కాలనీ సంతోష్ నగరాలకు భారీ వినాయకులను సొంత డబ్బులతో వినాయక విగ్రహాలను ఇప్పించడం జరిగింది. గత ఏడాది వినాయక చవితి సందర్భంగా 25 వినాయక మండపాలకు ఒక్కొక్క మండపానికి 200 చొప్పున లడ్లను పంపిణీ చేశారు. పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి లడ్డు ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ ఏడాది వినాయక చవితికి తనవంతుగా సాయ సహకారాలు అందించి నిమజ్జన కార్యక్రమం లో పలు పంచుకునేందుకు కొంతమంది ముఖ్యులతో చర్చించనున్నట్లు తెలిసింది.

# విద్యార్థుల సృజనాత్మకతకు నిలుపుటద్దం..

## మామిడిపండ్ల గంప కథల సంపుటి ఆవిష్కరణ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

భాష సాహిత్యం పట్ల విద్యార్థులు ఆసక్తిని, పఠనాసక్తిని పెంపొందించుకోవాలనీ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బంధనకల్ జెడ్పి ఉన్నత పాఠశాలలో శనివారము జరిగిన విద్యార్థులు రచించిన మామిడిపండ్ల గంప కథల సంపుటిని ఆవిష్కరిస్తూ వక్తలు ఎంపీడీవో లచ్చాలు, ఎంఈఓ రాజిరెడ్డి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, తెలుగు సారస్వత పరిషత్తు శాశ్వత సభ్యులు గరిపెల్లి అశోక్ తదితరులు మాట్లాడారు. విద్యార్థుల్లో కథలు, కవిత్వం, లేఖలు, వ్యాస, వివిధ ప్రక్రియలో రచనలు చేయడం పట్ల సాహిత్యం పై ఆసక్తిని స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. బాలల సృజనాత్మక ఆలోచనలకు పెద్ద పీట వేయాలని. భాష వస్తువు ప్రక్రియ లక్షణాల కంటే పిల్లల ఆలోచనలకు అక్షర రూపం ఇవ్వాలని, ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. కథలో రాసిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు బందెల రాజకుమార్, రాధా కిషన్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# రైతులను బ్యాంక్ అధికారులు ఇబ్బంది పెట్టవద్దు.

## ఏ ఐ యూకేఎస్ జిల్లా అధ్యక్షుడు కె. రాజన్న.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

రైతులు తీసుకున్న పంట రుణాలు అసలు వడ్డీ చెల్లించాలని బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షులు కె. రాజన్న అన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలను వడ్డీ మాత్రమే తీసుకొని రెన్యువల్ చేయాలని కోరుతూ బ్యాంకు ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, వెంకట్రాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చెస్ బోర్డ్స్ పంపిణి

## పాలమూరు యన్ ఆర్ ఐ ఫోరమ్ మరియు చెస్ నెటవర్క్ టీమ్ ఆధ్వర్యంలో...

సమయజ్యోతి న్యూస్ కృష్ణ....నారాయణ పేట జిల్లా

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చదరంగం క్రీడ పై ఆసక్తి పెంచాలని పాలమూరు యన్ ఆర్ ఐ ఫోరమ్ అధ్యక్షుడు రవిప్రకాష్ అన్నారు. శనివారం పాలమూరు యన్ ఆర్ ఐ అధ్యక్షుడు రవిప్రకాష్ మరియు మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డు లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో విద్యాధికారి మాట్లాడుతూ మీరు మా విద్యార్థులను చదరంగం క్రీడ వైపు అడుగులు వేయించాలనే తపనతో మా మండలానికి వచ్చి చెస్ బోర్డు లను అందించడం చాలా సంతోషం అని, మండలం లోని ఉపాధ్యాయులు ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సాయించాలని తెలుపుతూ, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుస్సీ, ముడుమాల విద్యార్థులను, వారిని ప్రోత్సాయించిన పిఈటి ఉపాధ్యాయులు సౌమ్య, మీనాకుమారిలను అభినందించారు, అలాగే అధ్యక్షుడు రవిప్రకాష్ మాట్లాడుతూ మీ కోసం మేము అమెరికా నుండి రావడం, ముంబై నుండి చెస్ బోర్డ్ లను తీసుకొని రావడం జరిగిందని తెలుపుతూ మీరంతా చదువుతో పాటు క్రీడలలో రాణించాలని తెలిపారు,ఈ కార్యక్రమం లో ఉమ్మడి పాలమూరు కోర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రతినిధి శ్రీకాంత్,శ్యామ్, కృష్ణ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి అమీన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



# పట్టణం నుండి పల్లెకు మార్చుకున్న ఓట్లను తొలగించండి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి

మందమర్రి పట్టణ వాసులు కొందరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వారి పలుకుబడిని ఉపయోగించి మందమర్రి గ్రామీణ ప్రాంతాలలో ఓటరుగా నమోదు చేయించుకున్నారని అలాంటి ఓటర్లను ఓటర్ లిస్ట్ ల నుండి వెంటనే తొలగించాలని కోరుతూ కాంగ్రెస్, బిఎస్పి, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ నాయకులు మందమర్రి ఎంపీడీఓ రాజేశ్వర్, తహసిల్దార్ సతీష్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు నీలయ్య, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, వేల్పుల రవి, గిర్నాటి జనార్దన్, కామెర దుర్గారాజ్ లు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, ఆగస్టు 30.

జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎన్ ఎస్ ఆధ్వర్యంలో

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు.

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 30 బజార్ హత్నూర్**




ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతికా బేగం అధ్యక్షతన. ఎన్ ఎస్ ఎస్ ఏ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ జక్కుల శ్రీకాంత్ చదువుకుంటున్న విద్యార్థినిలకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జక్కుల శ్రీకాంత్ మాట్లాడుతూ. క్యాన్సర్ వ్యాధి సోకడానికి కారణాలు. వేడి వేడి పదార్థాలు తినడం మత్తు పానీయాలు అతిగా ప్లాస్టిక్ లో తినే పదార్థాలు వాడడం. ప్లాస్టిక్ ప్లేట్లలో అన్నం తినడం. మద్యపానం ధూమపానం. ఫ్రిజ్లో నిలువ ఉంచిన పదార్థాలు అధికా రసాయన పురుగుల మందులు వాడడం వల్ల కూరగాయలు వల్ల క్యాన్ విపరీతంగా రోజు రోజుకి విషయ వలయంగా మారుతుందని. దేశంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. క్యాన్సర్ లో చాలా రకాల క్యాన్సర్ వ్యాధులు ఉంటాయని. ముందు జాగ్రత్తగా. పాటించాలని విద్యార్థులను ఉపాధ్యాయులను కోరారు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. క్యాన్సర్ వస్తే ఆ వ్యాధి లక్షణాలు ఏ విధంగా గుర్తించొచ్చు క్యాన్సర్ వచ్చినా మొదట్లోనే డాక్టర్లను సంప్రదిస్తే వ్యాధి ఎక్కువ కాకుండా నివారించవచ్చు అని అన్నారు. ముందు జాగ్రత్తగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ యాకూబ్ అలీ. పృథ్వీరాజ్. వైస్ ప్రిన్సిపాల్ రఘు. గణపతి. చంద్రకాంత్ రేఖా స్వప్న సోని. పూనమ్. కూనల్. నరేష్. శ్రీనివాస్. స్వామి. బోధన. బోధనేతర సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాయణపై ఆసక్తికర విషయాలు

## జటాయువు ప్రవేశంలో మొదటి భాగం ముగింపు

**ముంబై,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

రెండు భాగాలుగా, 4వేల కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న రామయణపై ఆసక్తికర వార్తలు వస్తున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నారు. ప్రపంచ మంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత నమిత్ మల్హోత్ర చెబుతున్నారు. ఇకపోతే ఏదైనా సినిమాను, కథను రెండు భాగాలు చెప్పాల్సి వచ్చినప్పుడు మొదటి భాగం ఎక్కడ ముగిస్తారన్నది చాలా ముఖ్యం 'బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' అన్న ప్రశ్న 'బాహుబలి' విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అందరికీ తెలిసిన ఇతిహాస గాథను బాలీవుడ్‌లో 'రామాయణ'గా తీర్చిదిద్దుతున్న సంగతి తెలిసిందే. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా విడుదల కానుంది. మరి ఈ భాగం ఏ సన్నివేశంతో ముగిస్తారన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. దానిపైనే చిత్ర బృందం స్పష్టత ఇచ్చింది. రాముడికి సీత జాడ గురించి 'జటాయువు' ఇచ్చే సందేశంతో ఫస్ట్ పార్ట్‌ను ముగిస్తారట. 'రామాయణ మొదటి భాగం జటాయువు మరణంతో ముగుస్తుంది. జటాయువుకు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇస్తారు. ఈ సన్నివేశంతో సీతాదేవిని ఎవరు అపహరించారో రాముడికి తెలుస్తుంది. అసలు యుద్ధం పార్ట్-2లో ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రంలో రావణాసురుడి పాత్రను కన్నడస్టార్ యశ్ పోషిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడి క్రూరత్వం, దయ, కనికరంలేని రాక్షస రాజుగా ఈ పాత్రను పూర్తిగా ఆవిష్కరిస్తారట. అందుకోసం ప్రత్యేకంగా




కొన్ని సన్నివేశాలను డిజైన్ చేసున్నారు. అసలు రావణబ్రహ్మ నేపథ్యాన్ని ఒళు గగురుపొడిచేలా తెరపై ఆవిష్కరించ నున్నారు. ఈ విషయాన్ని రామాయణ టీ-మ్ స్వయంగా పంచుకుంది. దాదాపు రూ.4 వేల కోట్లతో తెరకెక్కుతున్న 'రామాయణ'కు నితీశ్ తివారి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. రాముడి పాత్రలో రణబీర్ కపూర్ (శశిస ఔశుస), సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. తొలిభాగం 2026 దీపావళికి, రెండోభాగం 2027 దీపావళికి రానున్నాయి.

# మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

## -మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి

## -శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగ పడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధిం చడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడి యా సదస్సులో పాల్గొని మాట్లా డారు. పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడిం చారు. ప్రపంచం వేగంగా మారు తోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహ మ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణిం చదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు-. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొను గోలుదారు గానే మిగలకుండా ఎగుమతి దారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వ యానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయ వంతం కాదని మంత్రి రాజస్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవు తున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళు




్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చి అంటున్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు: సిపి సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజమాబాద్ బ్యూరో**

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆయన, నందిపేట్ లోని ఉమ్మెడ బ్రిడ్జ్ వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ నిమజ్జన స్థలాన్ని సందర్శించారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు, నిమజ్జన కోసం ఏర్పాటు చేసిన క్రేన్లు, లైటింగ్, వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ, పోలీసులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీజే లను అనుమతించకూడదని, ప్రజలు కూడా పోలీసు విభాగానికి సహకరించి, గణేశ్ నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జి శ్యామ్ రాజు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 30 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలంలోని కర్తల్ వార్ అమర్, అజయ్ వాళ్ల మాతృమూర్తి ఇటీవల పరమపదించడంతో యం పి గోడం నగేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు అదేవిధంగా దిలారి కిషన్ వాళ్ల సోదరుడు దిలారి మనోహర్ ఇటీవల మరణించడంతో వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ వెంకన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాటిపెల్లి రాజు మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ, మాజీ ఎంపీటీసీలు గజానంద్, ఈశ్వర్ మాజీ జడ్పీటీసీ శంకర్, సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్, వామన్ పటేల్, సుకుదేవ్, రాములు, రాజేశ్వర్, రవి,శంకర్, భూషణ్, ఉత్తం, గణేష్, నందు బోజన్న, వినాయక్ ప్రసన్నరావు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వెంటనే పునరుద్ధరించాలి

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 30 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రం లో టీఎస్ సిపిఎస్ ఈయూ ఆధ్వర్యంలో గోడ పత్రులను విడుదల చెయ్యడం జరిగింది. టి ఎస్ సీ పీ ఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ,సంఘం ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన పోరాట సభ నిర్వహించడం జరుగుతుందని, పెన్షన్ ప్రభుత్వాల దయాధాక్షిణ్యం కారాదు, పెన్షన్ ఉద్యోగి హక్కు -భిక్ష కాదన్నారు. సెప్టెంబర్ 1 సోమవారం ఉదయం 11గంటలకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యలయం ముందు టీజిఈజెఏసి తో కలసి శాంతియుత నిరసన ప్రదర్శనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణా ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్స్, కార్మికులు పెద్దఎత్తున హాజరై నుంచి కార్యక్రమం విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సుకుమార్, అభిలాష్, అనిల్ కుమార్, అశ్విన్, మీనాక్షి, అమోల్, మహేష్, భరత్, హరికిరణ్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్, జీవన్, పుండాలిక్, కపిల్, సంతోష్, మహేందర్, చందన్ బాబు, ప్రకాష్, రాజు, కాంతం, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులపై స్పందన లేని సిఎం రేవంత్ బిజెఎల్‌పినేత ఎలేటి విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):

సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీ-ల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయ పడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు- అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

# మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):

మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం

## -విద్యార్థులతో కలిసి ఎన్నో ఉద్యమాలు
## -సురవరం కు నివాళి అర్పించిన నేతలు

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు- బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు- వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు- పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు- చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

## -వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు
## -మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):



రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

# మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

## -ఆయన కుటుంబానికి అండగా ఉంటాం-సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):



జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది.. నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది.. దాని కింద మాగంటి గోపీనాథ్ అని రాసి ఉండేది. అప్పటు- ÷-నంచే తనకంటూ ఒక ప్రత్యేకత సంపాదించుకున్నారు గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే.. ఎన్టీఆర్ నాయకత్వంలో.. కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు.. తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే.. దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తీరని లోటు-. గోపీనాథ్ కుటుంబానికి మా పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

## -ఎరవుల కొరతపై విమర్శలు-పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా
## -కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):

శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం వద్ద కాసేపు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతి రేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వ హించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలు కొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసి ద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాము. ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతాం. అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశంలో స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యే లకు సంబంధించిన పక్రియ కొనసాగు తోంది, ఏ నిర్ణయం తీసుకుంటారో చూద్దాం అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు శాసన సభను తమకు అనుకూలంగా ఉండేలా నడిపించే ప్రయత్నం చేస్తోంది. రైతుల సమస్యల పైన, రాష్ట్రంలో ఉన్న ఎరువుల సంక్షోభం పైన మాట్లాడటం లేదు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి ఎరువుల కొరత రాలేదు. రైతులు లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదు. మరి ఎందుకు ఈరోజు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పులను లైన్లో పెట్టడం, ఆధార్ కార్డులను లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది? పండుగ రోజు కూడా రైతులు ఎరువుల కోసం లైన్లలో నిలబడి, వర్షంలో తడిసి ఇబ్బందులు పడే పరిస్థితి ఎందుకు వచ్చింది? పంట నష్టపోయిన రైతుల గురించి కానీ, భారీ వర్షాల వల్ల ఇబ్బం దుల గురించి గానీ సుదీర్ఘంగా చర్చించే అవకాశం అసెంబ్లీలో ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభం పైన అసెంబ్లీలో చర్చ పెట్టాలి అని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. 600కు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఈరోజు అవస్థల్లో ఉన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిన మోసంపైన అసెంబ్లీలో చర్చ జరగాలి. ఆరు గ్యారెంటీ-ల నుంచి 420 హామీల అమలు వైఫల్యాల దాకా అన్ని అంశాలపైన చర్చిద్దాం. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు, వాటి పైన చర్చ జరగాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉండే ఒకటి రెండు అంశాల పైననే మాట్లాడే ప్రయత్నం చేస్తోంది. ప్రజల కష్టాలు, సమస్యల పైన చర్చలకు అసెంబ్లీ వేదిక కావాలి. కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు జరగాలి. కాళేశ్వరంతో పాటు- అన్ని అంశాల పైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పీసీ ఘోష్ కమిషన్ పైన కూడా కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు



# గుత్తా అధ్యక్షతన మండలి బిఏసి సమావేశం

## చర్చించాల్సిన అంశాలపై ఎజెండా ఖరారు

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):

తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ, సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఏసి సమావేశం నిర్ణయం తీసుకోవడం విశేషం.



# కాళేశ్వరం, బిసి బిల్లుపై నేడు చర్చ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):

అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# గోదావరికి పోటెత్తిన వరద నీట మునిగిన బాసర వీధులు

ఆదిలాబాద్,ఆగస్ట్30(సమయజ్యోతి ):

నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జ్‌లు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

# మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**లక్ష క్యూసెక్కుల నీరు సింగూరు ప్రాజెక్టుకు చేరే అవకాశం**

**మహారాష్ట్రలోని లాతూర్ కర్ణాటకలోని సాయిగాం. నుండి లక్ష క్యూసెక్కుల నీరు భారీగా వరద నీరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా ( సమయజ్యోతి ఆగస్టు 30 )

మహారాష్ట్రలోని లాతూర్, కర్ణాటకలోని సాయిగాం నుంచి భారీ వర్షాలు వరద నీరు సుమారు లక్ష క్యూసెక్కులు సింగూరు ప్రాజెక్టుకు చేరుతున్నందున సింగూర్ నుండి లక్ష క్యూసెక్కుల నీరు మంజీరా కు విడుదల చేయాల్సి ఉన్నందున మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.పెద్ద ఎత్తున వరద నీరు చేరడం వల్ల వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఎవరూ కూడా ఆ ప్రాంతాలకు వెళ్లకుండా అధికారుల అప్రమత్తం చేయాలని పశువుల కాపరులు, జాలర్లు చేపల వేటకు వెళ్ళనియొద్దని, అప్రమత్తతే ఆయుధంగా ప్రజలు గుర్తించి అధికారులకు సహకరించాలన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్. రాహుల్ రాజ్

**జిల్లా ఎస్పీ.డివి. శ్రీనివాసరావు కొల్లిగడ్డ గణేష్ మండపం సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



మెదక్ జిల్లా ( సమయజ్యోతి ఆగస్టు 30)

శనివారం కొముటూరు చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు ఆయన సూచనలు చేశారు.తరువాత ఎస్పీ జిల్లాలో అతి పెద్ద విగ్రహం అయినా కొల్లిగడ్డ గణేష్ మండపాన్ని సందర్శించి కమిటీ సభ్యులను కలుసుకున్నారు. నిమజ్జనం మరియు ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై వారికి సూచనలు అందించారు. అదేవిధంగా పట్టణంలోని పలు వినాయక మండపాలను కూడా పరిశీలించిన ఎస్పీ ప్రజలు శాంతి, సోదరభావంతో ఉత్సవాలు జరుపుకోవాలని, పోలీస్ శాఖ అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి డి. ప్రసన్న కుమార్.మెదక్ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మరియు రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి. మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ ఎస్. సందీప్ రెడ్డి. మరియు రూరల్ ఎసై. మురళి గారు సిబ్బంది పాల్గొన్నారు.



# పిట్లం. ఓటర్ల జాబితాను పరిశీలించిన బి ఆర్ ఎస్ నాయకులు

పిట్లం. (సమయజ్యోతి ) ఆగస్టు 30

పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బి. ఆర్ ఎస్ నేతలు పంచాయితీ పరిధిలోని ఓటర్ల జాబితాను పరిశీలించారు వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైందని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ముఖ్యంగా యువ ఓటర్లు కొత్తగా అర్హత సాధించిన వారి పేర్లను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నామన్నారు పిట్లం గ్రామపంచాయతీ సెక్రటరీ బలరాం నర్సా గౌడ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పింఛన్ కోసం తీవ్ర అవస్థలు

పిట్లం (సమయజ్యోతి ) ఆగస్టు 30

పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కిష్టాపూర్ నుంచి చిన్న కొడంగల్ వెళ్లే దారి కొట్టుకుపోయింది బ్రాహ్మణపల్లి తాండకు కిష్టాపూర్ తాండకు రాకపోకలు నిలిచిపోయాయి దీంతో తాండవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు పింఛన్ కోడ్ పడడంతో వృద్ధులు వికలాంగులు ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని వరద గీతాన్ని దాటుకొని పింఛన్ కోసం వెళ్లారు తండాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని%ఎ% తాండవాసులు కోరుతున్నారు



# పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి

**శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**





మెదక్ జిల్లా ( సమయజ్యోతి )

( ఆగస్టు 30 )

సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీ జె. వెంకట నర్సింహారావు గారు (%ఎజ%-2454) ని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారుమొదటగా జిల్లా ఎస్పీ శాలువా, పూలమాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం నిజంగా అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూపోలీసు వ్యవస్థకు మీరు అందించిన సేవలు మరువలేనివి. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారుసేవా ప్రస్థానం శ్రీ జె. వెంకట నర్సింహారావు గారు 30-11-1993న కానిస్టేబుల్ (%హా=%)గా నియమితులై, 2005లో సివిల్ కానిస్టేబుల్గా మారారు. కరీంనగర్ జిల్లా పరిధిలో ముత్తారం, సిరిసిల్ల, కరీంనగర్ టౌన్ %హా%లలో విధులు నిర్వర్తించారు. అనంతరం 07-04-2022న హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొంది మెదక్ జిల్లాలో శంకరంపేట-%=% పి.ఎస్.లో విధులు నిర్వర్తిస్తున్నారు.32 సంవత్సరాలకు పైగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన నర్సింహారావు గారు, తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేయడం విశేషం అని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్ ఆర్ఐ శైలందర్. మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమయపాలని పాటించని ఉద్యోగులపై చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల కార్యాలయాలు ఆకస్మిక తనికిలు**

**ఎన్.ఐసి కార్యాలయ పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్**

**కలెక్టర్ తనిఖీలతో అధికారులు,సిబ్బంది హడల్**

**హాజరు పట్టికల పరిశీలించి సమయానికి రాని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించిన కలెక్టర్.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





మెదక్ జిల్లా ( సమయజ్యోతి ఆగస్టు 30 )

ఉద్యోగులందరూ బాధ్యతగా పనిచేసినప్పుడే శాఖల పనితీరు మెరుగుపడి ప్రజలకు ఉత్తమ సేవలో అందించినవారు అవుతామని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలు కార్యాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు రెవిన్యూ కార్యాలయంతో పాటుఅవుట్వార్డ్ ఇన్వార్డ్ సెక్షన్, ఖజానా శాఖ కార్యాలయం, ఎన్.ఐసి కార్యాలయం తనిఖీ హాజరు పట్టికని పరిశీలించి 11:30 అవుతున్న కొంతమంది సిబ్బంది విధులకు రాలేదని ఈ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.ఐసి కార్యాలయ పనితీరు బాగోలేదని అధికారి విధుల్లో ఉండాల్సిన ఉద్యోగి కలెక్టర్కు సమాచారం ఇవ్వకుండా సెలవు పై వెళ్ళటం పై అసహనం వ్యక్తం చేశారు మెమో జారీ చేయాలని డిఆర్ఓ ఆదేశించారు. ఖజానా శాఖ కార్యాలయం తనిఖీ చేస్తూ పెన్షన్ మంజూరులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు , ఖజానా శాఖ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.సిబ్బంది హాజరు పట్టిక పరిశీలిస్తూ సమయపాలన పాటించని ఉద్యోగులపై మెమో లు జారీ చేయాలన్నారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ తమ కర్తవ్య బాధ్యత లను చిత్త శుద్ధితో నిర్వహించాలని , ఉదయం 10:30 కల్లా కార్యాలయాలకు చేరుకుని క్రమశిక్షణగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో బాధ్యతారాహిత్యం తగదు అన్నారు వివిధ శాఖల అధికారుల ఉన్నతాధికారుల ఆదేశాలు బేకాతర చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ అకౌంటెంట్ పరమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మరమ్మత్తు వేగం రాకపోకలు సులభం

పాపన్నపేట(సమయజ్యోతి) ఆగష్టు 30.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నార్సింగి నుంచి పెద్ద శంకరంపేట్ ప్రధాన రహదారిలో నార్సింగి గ్రామ సరిహద్దు దారి లో గుంతలు ఏర్పడింది అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు శనివారం రహదారి మరమ్మతులు చేశారు సంబంధిత శాఖ అధికారులు వేగంగా స్పందించి ఈ దారి పునరుద్ధరణ చేసి రాకపోకల ప్రయాణం సులభం చేశారు.



# తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

**మహబూబ్ నగర్ (సమయజ్యోతి జిల్లా )ఆగస్టు 30**

సర్పంచ్ ఎలక్షన్స్: హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల (సర్పంచ్ ఎలక్షన్స్) నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌కు తాజాగా అధికారికంగా లేఖ రాసింది. ఈ లేఖతో స్థానిక ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన లేఖ ఆధారంగా.. ఎన్నికల సంఘం కూడా ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఓటర్ల జాబితా ప్రచురణ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని సూచించింది.ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం తెలంగాణలో గ్రామ పంచాయతీలకు దాదాపు ఐదేళ్లుగా ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ పాలక మండళ్ల కాలపరిమితి ముగియడంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. అప్పటి నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అయితే స్థానిక ఎన్నికల నిర్వహణపై హైకోర్టు అనేకసార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గతంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం కోర్టుకు తెలిపినప్పటికీ




కొన్ని సాంకేతిక కారణాల వల్ల ప్రక్రియ ఆలస్యమైంది. తాజా హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు ప్రారంభించింది. ఓటర్ల జాబితాపై దృష్టి న్నికల సంఘం ప్రధానంగా ఓటర్ల జాబితాపై దృష్టి సారించింది. ఓటర్ల జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే వాటిని సవరించి, తుది జాబితాను త్వరగా ప్రచురించాలని ఆదేశించింది. గ్రామాలు, మండలాల వారీగా ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని అధికారులకు సూచించింది. ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి ఇది చాలా ముఖ్యమని పేర్కొంది.రాజకీయ పార్టీల స్పందన ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా విడుదలయ్యే అవకాశం ఉండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడే సన్నాహాలు ప్రారంభించాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచారం వ్యూహాలపై దృష్టి సారిస్తున్నాయి. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ఇది ఒక మంచి అవకాశం అని పార్టీలు భావిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీల బలాబలాలను, ప్రజల్లో ఉన్న ఆదరణను తెలియజేస్తాయి. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తమ గ్రామాలకు అవసరమైన సర్పంచ్‌లను ఎన్నుకోనున్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారిక ప్రకటన వెలువడగానే రాజకీయ సందడి మరింతగా పెరుగుతుంది. ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజాస్వామ్య ప్రక్రియకు బలం చేకూర్చనున్నాయి.

# ఎన్నికల స్టంట్ కోసమే లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తెరపైకి తీసుకువచ్చింది...

## ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడిచిన ఇప్పటివరకు తట్టెడు మన్ను కూడా తీయలేదంటూ కాంగ్రెస్ పై మండిపడ్డ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి ( సమయజ్యోతి , ప్రతినిధి) ఆగస్టు 30**

ఎన్నికల స్టంట్ కోసమే లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తెరపైకి తీసుకువస్తుందని బీఆర్ఎస్ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విమర్శించారు. లక్ష్మీదేవి పల్లి పనులు పూర్తి కావాలంటే పది సంవత్సరాలు పడుతుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడిచిన ఇప్పటివరకు తట్టెడు మన్ను కూడా తీయలేదని మహేష్ రెడ్డి మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఐదు రిజర్వాయర్లు పూర్తి చేశారని ఆయన గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి పనులు నడుస్తున్నప్పుడు కాంగ్రెస్ నాయకులే



అప్పట్లో కేసులు వేసి అడ్డుకుందని, ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలు ఉండడంతో సాగునీరు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు అంటూ పరిగి, షాద్‌నగర్ ఇద్దరు ఎమ్మెల్యేలు విలేకరుల సమావేశం నిర్వహించి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు తొందర్లో పూర్తి చేస్తామని చెప్పడం ఆచరణలో చూయించాలని డిమాండ్ చేశారు. 20 వేల కోట్లు వెచ్చించి ప్రాజెక్ట్ నిర్మాణంకన్నా ఉదండాపూర్ నుంచి 5600 కోట్లతో వచ్చిన టెండర్లను రద్దు చేశారని తిరిగి ఆ పనులు ప్రారంభిస్తే వికారాబాద్ ,రంగారెడ్డి జిల్లాలకు కాల్వల ద్వారా నీరు తెప్పించవచ్చన్నారు. శంకుస్థాపనలతో గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ప్రారంభోత్సవాలు మాత్రం చేయడం లేదంటూ ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ట సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

## ఆయన గెలుపు అవసరముందని వెల్లడి ఐదు వామపక్షాల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు- వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు- తెలిపారు. అంతకు ముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ-లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు- వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# ధ్వంసమైన వంతెన రోడ్డు మరమ్మత్తు చర్యలకు ఏఈకి కుర్తివాడ గ్రామస్తుల విజ్ఞప్తి.

**పాపన్నపేట(సమయజ్యోతి ) ఆగస్టు 30.**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని కుర్తివాడ గ్రామ శివారులోని ఎంచ వాగుపై నిర్మించిన వంతెన రోడ్డు పూర్తిగా ధ్వంసం అవడంతో శనివారం కిసాన్ సెల్ కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ గోపాల్ లు పరిశీలించారు. వరద నష్టాన్ని గ్రామస్తులు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డికి వివరించారు. గ్రామానికి చెందిన పంట పొలాలకు వెళ్లాలంటే ఈ వంతెనను దాటాల్సిందేనని గ్రామస్తులు ఈ సందర్భంగా వారికి తెలిపి, మరమ్మతుల కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి మరమ్మత్తు చర్యలు చేపడతామని పిఆర్ ఏఈ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, మాజీ ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, సంజీవరెడ్డి, రామా గౌడ్, రాజేందర్, నరేష్, జగన్ రెడ్డి, ముశెట్టి కిష్టయ్య గ్రామస్తులు మోహన్ రావు, వెంకటేశం, బసవలింగప్ప తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుని పూజలో దోమ తహసీల్దార్ గోవిందమ్మ

**దోమ (సమయజ్యోతి ప్రతినిధి) ఆగస్టు 30**

దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనిలో కొలువు దీరిన బొజ్జ గణపయ్య పూజ, హెూమ కార్యక్రమంలో దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోవిందమ్మ మాట్లాడుతూ కాలనీ వాసులు ఎక తాటిపై ఉండి అతి తక్కువ సమయంలో శాశ్వతంగా వినాయక షెడ్డు నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాలనీ వాసులు తహసీల్ సిబ్బందిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయాబ్ తహసీల్దార్ నర్సిములు, ఆర్ ఐ లు సుదర్శన్, రాంచందర్ రావ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, అర్చకులు గౌరారం రాఘవేందర్ రావు,ఈ జి ఎస్ సిబ్బంది, సిఎస్ సి నిర్వాహకులు చంద్రశేఖర్ గౌడ్,బోయిని వెంకటయ్య, చాకలి రాఘవేందర్,గొడుగు రమేష్,వెంకట్ రాములు,వీరన్న, శ్రీనివాస్, బిచ్చయ్య, సుజాత, భాగ్య, బసమ్మ,సుజాత, జ్యోతి, మాధవి, జయమ్మ, అలవేలు, భారతమ్మ,మంజుల,భక్తులు, తదితరులు పాల్గొన్నారు,



# ఓటర్ జాబితా బూత్ సెంటర్ పరిశీలన పంచాయతీ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలతో మీటింగ్ ఏ శ్రీనివాసరావు ఎంపీడీవో

## పాల్గొన్న బుర్రి సాగర్ జీరో సెవెన్

**వరంగల్ జిల్లా ప్రతినిధి (సమయజ్యోతి ) ఆగస్టు 30**

నర్సంపేట ఎంపీడీవో కార్యాలయం ఈరోజు ఏ శ్రీనివాసరావు ఎంపీడీవో అన్ని పార్టీల పిలిచి ఓటర్ జాబితాను బూత్ సెంటర్లు పరిశీలన అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు రాబోయే పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసే ప్రక్రియలో అన్ని బూత్ సెంటర్ల పరిశీలన మరియు అభ్యంతరాలు ఓటరు జాబితాలో తేడాలు మిస్సింగ్ ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి ఓటర్ బదిలీ చేసే ప్రక్రియ వివిధ అన్ని అంశాల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సిపిఎం సిపిఐ బి ఆర్ పి వైఎస్ఆర్సిపి బుర్రి సాగర్ జీరో సెవెన్ మొదలగు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు



# ప్రజలకు అనుగుణంగా పాలన – నారాయణ

**నెల్లూరు,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ప్రజల అవసరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగడమే ప్రజాపాలన అని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం అదే చేస్తోందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు. నెల్లూరులో 6 వాటర్ ఎ÷-లాంట్ల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పారు. జిల్లాలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డ్రెయిన్ల పనులు 10 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.

# కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

## -పరమసముద్రం వద్ద బాబు జలహారతి-నీటి చేరికతలో సీమ వాసుల్లో ఆనందం

**చిత్తూరు,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్ర బాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కుప్పం మండలం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు జల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు.. ఈ జలహారతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామా నాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.. తమ నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినా దాలు చేశారు కుప్పం ప్రజలు.. కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించారు ముఖ్యమంత్రి చంద్రబాబు .. మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణిం చారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళు తున్నామని ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. చక్కటి సదుపాయాన్ని కల్పిం చారని.. తమకు డబ్బులు ఆదా అవుతు న్నాయని సీఎంతో చెప్పారు.. హంద్రీ - నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు సీఎం చంద్రబాబు తెలియ జేశారు.. మొత్తంగా సీమ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కరువు సీమ కాదు.. ఇక నుంచి ధాన్య రాశులను పండించే రతనాల సీమ అని చెప్పుకునే సమయం ఆసన్నమైంది. కృష్ణా జలాలు కుప్పం చేరటమే అందుకు కారణం. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ వందల కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం చేరుకోవడంతో రాయల సీమలో ఆనందోత్సాహం నెలకొంది. కృష్ణా జలాలు కుప్పం చేరిన వేళ జలహారతి ఇచ్చేందుకు సీఎం చంద్ర బాబు శుక్రవారం కుప్పం చేరు కున్నారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనే కలను చంద్రబాబు నిజం చేశారని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లింది చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల ఇవాళ హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు- భూములకు చేరాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు- ఖర్చు పెట్టారు చంద్రబాబు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజ ర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది. హంద్రీనీవా ఆయకట్టు-లో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగు నీరిస్తే... రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు-, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగు తుంది. జులై 17న కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సీఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వడంతో కల నెరవేరింది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టీ-ఎంసీల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరు వులు అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగన ున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది.

# కోటంరెడ్డి హత్యకు కుట్ర

## లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**నెల్లూరు,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకరు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు- సమాచారం అందుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు. వారంతా పాత నేరస్థులు అని నిర్ధారించారు. గతంలో పలు నేరాలకి పాల్పడినట్లు- పోలీసులు వెల్లడించారు. జగదీశ్ ఇటీవల అరెస్ట్ అయ్యి, గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడు. మిగిలిన నలుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న అంశం, కుట్ర వెనుక ఎవరున్నారనే వాటిపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ వీడియో వైరల్ అవడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది. హోంమంత్రి అనిత వెంటనే ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఫోన్ చేశారు. ప్రభుత్వం మొత్తం అండగా ఉంటు-ందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కోటంరెడ్డి అనుచరులు, టీడీపీ శ్రేణులు ఆయన కార్యాలయం వద్దకి ఒక్కొక్కరిగా చేరుకుంటున్నారు.

# తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

## సెప్టెంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ: స్పీకర్

**అనకాపల్లి,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా ఓ సమవేశాన్ని ఏర్పాటుచేస్తున్నామని, సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు-చేస్తున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

# ఆసియా కప్ క్రికెట్ మేనేజర్‌గా ప్రశాంత్

## అభినందించిన డిప్యూటి సిఎం పవన్

**విశాఖపట్నం,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

దుబాయ్, అబుదాబిలో సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ-20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఏపీ డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్.. విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌ను కలిశారు. తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల డిప్యూటీ- సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఇది మనకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

# ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

## -నిత్యం ముళ్ల ప్రయాణం నాది-ఎన్నో సమ్మెట దెబ్బలు తిన్న రాజకీయం

## -హత్య బెదరింపు వ్యవహారంపై శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు

**నెల్లూరు,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబం ధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ల మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు బెద రదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రశాంతమైన నెల్లూరులో కొంతమంది రౌడీ షీటర్లు అరాచకాలు చేస్తున్నారు అని దుయ్య బట్టారు.. జులై 1న రౌడీ షీటర్లు కూర్చుని నన్ను చంపాలని మాట్లాడు కున్నారు.. మూడు రోజుల ముందు పోలీసులకు వస్తే.. ఎందుకు నాకు సమా చారం ఇవ్వలేదు..? అని నిల దీశారు.. అసలు, నన్ను చంపితే డబ్బు ఎవరు ఇస్తారనేది పోలీసుల విచారణలో తెలి యాలన్నారు.. రాజ్యాధికారం కోసం సొంత ఇంట్లో కుటుంబ సభ్యులను చంపే సంప్రదాయం మా ఇంట్లో లేదని వ్యాఖ్యా నించారు. రౌడీ షీటర్లు నా తమ్ముడు గిరిధర్ రెడ్డి అనుచరులు అని ఓ మీడియా రాసిందని మండిపడ్డారు.. విద్యార్థి దశలోనే ఎన్నో పోరాటాలు చేశాను. రౌడీలకు, గుండాలకు భయ పడనన్న ఆయన.. వైఎస్ జగన్ ని ధిక్కరించి వీధుల్లోకి వచ్చి పోరాటం చేశాను.. 16 నెలలు అధికారాన్ని వదులు కుని టీ-డీపీలో చేరాను. వైస్సార్సీపీకి సవాల్ విసిరుతున్నా.. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. వెనకడుగు వేసి దేలన్నారు.. అసలు, నన్ను చంపితే కోట్లు-రూపాయల డబ్బులు ఇస్తామని ఎవరు చెప్పారో పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడను.. నన్ను హత్య చేస్తామని మాట్లా డిన గుండాలకు మా ఇంట్లో చిన్న పిల్లలు కూడా భయపడరు.. నా చివరి శ్వాస, ఓపిక, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా జీవితంలోనే ఉంటాను అని ప్రకటించారు కోటంరెడ్డి..వైసీపీతో నాకు తీవ్రంగా విబేధాలు ఉన్నాయి.. వాళ్ల సోషల్ మీడియా నా మీద విషం చిమ్ముతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతుంటే.. ఒక్కరికి కూడా నేను నష్టం కల్గించలేదన్న ఆయన.. అసలు, వైస్సార్సీపీ నేతలు నన్ను ఎందుకు గెలుకుతున్నారు..? అని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి నా గన్‌మెన్‌లను తొలగించారని గుర్తుచేశారు. పోలీసులు ఎక్కడా వైఫల్యం చెందలేదు.. రౌడీ యిజంపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు.. పోలీసులు కఠినంగా వ్యవహరించడం వల్లే నిందితులు జైల్లులో ఉన్నారని తెలిపారు.. ఇక, వీడియోలో మాట్లాడిన ఒకరిద్దరు వ్యక్తులు నాకు



తెలుసని పేర్కొన్నారు.. నా హత్యకు ఇచ్చిన సుపారీ ఎంత అనేది పోలీసులే తేల్చాలన్నారు.

# ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ

**నెల్లూరు,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

ప్రజల అవసరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగడమే ప్రజాపాలన అని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం అదే చేస్తోందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

## -ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా-అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం--పరమసముద్రం సభలో చంద్రబాబునాయుడు

**కుప్పం,ఆగస్ట్30(సమయజ్యోతి ):**

రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్ర బాబు నాయుడు అన్నారు. ప్రతి చెరు వుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పల మనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొ స్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొ చ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు-ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు-ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమ సముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే..






పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలం గాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్విని యోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందు కెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డు కునేం దుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండి పడ్డారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు తదితరులు పాల్గొ న్నారు.

## పిచ్‌కు నిప్పుపెట్టిన గ్రౌండ్ స్టాఫ్



క్రికెట్ మ్యాచ్?కు వర్షం ఆడ్డంకి కలిగించడం సహజమే. దీంతో మైదానంలోని పిచ్ తడవకుండా కవర్లు కప్పుతారు. అలా పిచ్?ను కాపాడుతారు. వర్షం తర్వాత పిచ్?పై రోలన్?ను అటూ, ఇటూ తిప్పుతూ పిచ్?ను ఎండబెడతారు. కానీ వర్షం తర్వాత మైదానం ఎండబెట్టడానికి ఓ మ్యాచ్?లో తీసుకున్న ఒక వింత నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నమీబియా- స్కాట్లాండ్ మధ్య జరిగిన %×జజ% వరల్డ్‌కప్ లీగ్ 2 మ్యాచ్‌లో గ్రౌండ్ స్టాఫ్ పిచ్‌పై మంటలు పెట్టారు. ఈ ఘటన ఫొటోలు బయటకొచ్చాయి. ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో క్రికెట్?లో లో హాట్ టాపిక్ గా మారింది.కెనడాలోని అంటారియో మ్యాపిల్ లీఫ్ నార్త్ వెస్ట్ గ్రౌండ్‌లో ఆగస్ట్ 29న వర్షం పడింది. ఉదయం నుంచే ఆట మొదలు కాలేదు. మధ్యలో పలు సార్లు పిచ్ ఇన్‌స్పెక్షన్‌లు చేసినా పరిస్థితి మెరుగుపడలేదు. సాయంత్రం మరోసారి పరిశీలనకు సిద్ధమవుతున్నప్పుడే గ్రౌండ్ స్టాఫ్ ఒక విచిత్రమైన పద్ధతి ఎంచుకున్నారు. పిచ్‌పై నిప్పు పెట్టి దాన్ని ఎండబెట్టాలని చూశారు. ఫొటోలు బయటకు రావడంతో అభిమానులు ఆశ్చర్యపోయారు. ఇది ఆధునిక క్రికెట్‌లో చాలా అరుదుగా జరిగే విషయం. అయినప్పటికీ పిచ్ పూర్తిగా ఆడే స్థితికి రాకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది.నమీబియా- స్కాట్లాండ్ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ఇప్పటివరకు 21 మ్యాచ్‌ల్లో 11 విజయాలతో స్కాట్లాండ్ 3వ స్థానంలో ఉంది. మరోవైపు 22 మ్యాచ్‌లు ఆడిన నమీబియా కేవలం 8 గెలిచి 6వ స్థానంలో నిలిచింది. అమెరికా జట్టు 20 మ్యాచ్‌ల్లో 14 విజయాలతో అగ్రస్థానంలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి మ్యాచ్ ఫలితం జట్ల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. కాబట్టి మ్యాచ్ రద్దు కావడం ఇరుజట్లకూ తలనొప్పిగా మారింది.ఈ మ్యాచ్‌కు ముందు నమీబియా, కెనడాపై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కానీ స్కాట్లాండ్ మాత్రం నెదర్లాండ్స్ చేతిలో ఓడిపోయింది. 369 పరుగులు చేసినా, డచ్ జట్టు నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేధించింది. ఈ ఫలితాల తర్వాత స్కాట్లాండ్ పాయింట్ల పట్టికలో నిలబడేందుకు ఇబ్బంది పడుతోంది.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

## స్పెషల్ ఆఫర్ ఇచ్చిన బీసీసీఐ



టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా? అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా? అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.

# ప్రొ కబడ్డీ చీఫ్ గెస్ట్‌గా వైభవ్



2025 ప్రొ కబడ్డీ సీజన్ 12 ఘనంగా ప్రారంభమైంది. విశాఖపట్టణం వేదికగా తొలి అంచె పోటీలు జరగనున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గ్రాండ్?గా ఓపెనింగ్ సెర్మనీ జరిగింది. ఈ సెలబ్రేషన్స్?కు ఐపీఎల్ సంచలనం 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రమే వచ్చిన వైభవ్?కు, నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అయితే మ్యాచ్? ప్రారంభానికి ముందు వైభవ్ స్పెషల్ అట్రాక్షన్?గా నిలిచాడు. అందరి చూపును 14ఏళ్ల వైభవ్ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే కబడ్డీ మ్యాట్?పై బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ప్లేయర్స్?తో కలిసి సరదాగా కాసేపు కబడ్డీ కూడా ఆడి ఆకట్టుకున్నాడు. అనంతరం వైభవ్ సూర్యవంశీ చేతుల మీదుగా ఈవెంట్ ప్రారంభం అయ్యింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. ఇక ఈ కార్యక్రమంలో కబడ్డీ లెజెండరీ ప్లేయర్ పర్?దీప్ నర్వాల్‌ను సన్మానించారు. కాగా పర్?దీప్ ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలోనే 1801 రైడ్ పాయింట్లు సాధించి, ఈ టోర్నీలో అత్యధిక రైడ్ పాయింట్లు సాధించిన ప్లేయర్?గా టాప్?లో కొనసాగుతున్నాడు.2025 ఐపీఎల్?లో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేశాడు. 14ఏళ్ల 23 రోజులకే ఐపీఎల్?లో డెబ్యూ మ్యాచ్? ఆడాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్?లో అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ బిహారీ ప్లేయర్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ బాది ఆశ్చర్యపర్చాడు. దీంతోనే ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన, అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు.కాగా, ఈ సీజన్?ను తెలుగు టైటాన్స్ ఓటమితో ఆరంభించింది. తమిళ్ తలైవాస్- తెలుగు టైటాన్స్ జట్ల మధ్య ఈ సీజన్ ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్?లో తమిళ్ తలైవాస్ జట్టు 38- 35 తేడాతో తెలుగు టైటాన్స్?ను ఓడించింది. అర్జున్ దేశ్వాల్ సూపర్ 10 నమోదు చేయగా, పవన్ సెహ్రావత్ 9 పాయింట్లు సాధించాడు. ఈ ఇద్దరూ తమిళ్ తలైవాస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

## చిన్న స్వామి వద్ద తొక్కిసలాట ఘటన

### మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారీకేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.



# సల్మాన్ నిజామ్ పరుగుల సునామీ



మన దేశంలో టాలెంటుకు కొరత లేదు. ఈ దేశంలో ప్రతిరోజూ కొత్త కొత్త స్టార్లు వెలుగులోకి వస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రాష్ట్రాలలో టీ20 లీగ్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ పరుగుల సునామీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ బ్యాటింగ్ తుఫాను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టి ఒక రికార్డు సృష్టించాడు. దీంతో ఒకే ఓవర్‌లో 40 పరుగులు రాబట్టాడు. కేరళ క్రికెట్ లీగ్‌లో అదానీ తిరువనంతపురం రాయల్స్, కలికట్ గ్లోబ్‌స్టార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులకు ఒక అద్భుతమైన ఎక్స్?పీరియన్స్ ఎదురైంది. కలికట్ గ్లోబ్‌స్టార్ జట్టు 18 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 115 పరుగులు మాత్రమే చేసింది. ఆ సమయంలో 13 బంతుల్లో 17 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్న సల్మాన్ నిజార్‌పై అందరి ఆశలు నిలిచాయి.19వ ఓవర్‌లో సల్మాన్ మొదట 5 సిక్స్‌లు కొట్టి, చివరి బంతికి ఒక పరుగు తీసుకున్నాడు. ఆ తర్వాత చివరి ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఓవర్‌లో ఒక నోబాల్, వైడ్ కూడా ఉన్నాయి. ఈ విధంగా ఒకే ఓవర్‌లో ఏకంగా 40 పరుగులు వచ్చాయి. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టాడు. ఈ రెండు ఓవర్లలో మొత్తం 71 పరుగులు వచ్చాయి. దీంతో అతని జట్టు 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. సల్మాన్ కేవలం 26 బంతుల్లోనే 86 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు.సల్మాన్ నిజార్ తన 86 పరుగుల ఇన్నింగ్స్‌లో మొత్తం 12 భారీ సిక్స్‌లు కొట్టాడు. ఈ కేరళ క్రికెట్ లీగ్ 2025 సీజన్‌లో సల్మాన్ విధ్వంసం క్రియేట్ చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా అతను 26 బంతుల్లో అజేయంగా 48 పరుగులు, 34 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇదే సీజన్‌లో మరోసారి అతను 44 బంతుల్లో 77 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్ 2025లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సల్మాన్‌ను ట్రయల్స్‌కు పిలిచింది. అతని ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఐపీఎల్ 2026 వేలంలో భారీ మొత్తం పలికే అవకాశం ఉంది.

# ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

## విడుదల కోసం అభిమానుల ఆసక్తి




స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

# చిరుతో...వెంకటేశ్ చేరేది అప్పుడే

'మన శంకరవరప్రసాద్ గారు'గా సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు చిరంజీవి. ఆయన -టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. హీరో వెంకటేశ్ ఇందులో ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నట్లు- అనిల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమా కోసం ఆయన వచ్చే నెల మధ్య నుంచి సెట్లోకి అడుగు పెట్టనున్నట్లు- సమాచారం. హైదరాబాద్‌లో మొదలు కానున్న ఈ కొత్త షెడ్యూల్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఈ కథలో వెంకీ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉందని.. చిరుతో పాటతో పాటు- యాక్షన్ సీక్వెన్స్‌లోనూ భాగమయ్యే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో సాగే ఈ కుటుంబ కథా చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



# మిరాయ్ చిత్రంపై అంచనాలు పెంచిన ట్రైలర్

ఈ మధ్యకాలంలో వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలు కూడా గ్రాఫిక్స్ విషయంలో నెటిజన్లను మెప్పించలేక ట్రోలింగ్ బారిన పడుతున్నాయి. కానీ యంగ్ హీరో తేజ సజ్జ పరిమిత బడ్జెట్‌లోనూ వావ్ ఫ్యాక్టర్ ఉన్న విజువల్ సినిమాలతో సూపర్ హీరోగా ఎదుగుతున్నాడు. 'హనుమాన్' తర్వాత ఆయన జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుని, పాన్ ఇండియా ప్రేక్షకులకు యూనివర్సల్ కంటెంట్ అందిస్తున్నాడు. తాజాగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' ట్రైలర్ రిలీజ్ అయింది. కేవలం మూడు నిమిషాల -టైలర్ మాత్రమే అయినా, సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది.ప్రారంభం నుండి ముగింపు వరకు ప్రతి ఫ్రేమ్ గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉంది. ఈ మధ్యకాలంలో ఇంత యునానిమస్ పాజిటివ్ రెస్పాన్స్ పొందిన -టైలర్ మరొకటి రాలేదని చెప్పాలి. -టైలర్‌లో హీరో తేజ సజ్జ, విలన్ కోసం వెతికే తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలు, వాటిని అడ్డుకునే యోధుడి పోరాటం, ఎనర్జిటిక్ యాక్షన్ స్టంట్స్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ అందించిన విధంగా సన్నివేశాలు ఉన్నాయి.యోధుడిగా కనిపించబోతున్న తేజ.. మరోసారి సూపర్ హీరోగా - ట్రైలర్‌తో సక్సెస్ అయ్యాడు. -టైలర్ చివర్లో శ్రీరాముడు షాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో సోషల్ మీడియాలో ప్రశంసలు పొందుతోంది. ఈ సినిమాలో డైనమిక్ హీరో మంచు మనోజ్, సీనియర్ హీరోయిన్ శ్రియ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొత్తంగా, ఈ ఫాంటసీ యాక్షన్-అడ్వెంచర్ సినిమా పాన్ ఇండియా ప్రేక్షకులకు అంచనాలను పెంచుతూ, సెప్టెంబర్ 12న బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది.




# దసరా కానుకగా పవన్ కళ్యాణ్ ఓజి

## సువ్వీసువ్వీ పాటకు వేలాది లైక్‌లు

హరిహర వీరమల్లు చిత్రంతో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఓజీ చిత్రంతో ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరాకి వస్తుందని ముందు ప్రచారం జరిగినా, అది రేసు నుంచి తప్పకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్‌కి సిద్ధమైంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చెప్పకొస్తున్నారు.సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగి రావడం, చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నది చిత్ర కథగా తెలుస్తుంది. ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు వంటి సీన్స్‌ని సుజీత్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడట. పదేళ్లు కనిపించకుండా పోయిన ఓజస్ ఎక్కడికి వెళ్లాడు, ఏం చేశాడు అన్నది ఏ మాత్రం గెస్ చేయలేరట. కథ వినడానికి రొటీ-న్‌గానే ఉన్నా సుజీత్ టేకింగ్ సినిమాని మరో స్థాయికి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన 'సువ్వి సువ్వి' సాంగ్‌లో అయితే పవన్ లుక్ ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది అని చెప్పాలి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# అల్లు అరవింద్ ఇంట విషాదం

## అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత - భౌతిక కాయం స్ఫందర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు



అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685